# విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

బుధవారం 29, జనవరి -2025 4 పేజీలు


## రూ.10 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేసిన ఎంపీ వేమిరెడ్డి

**విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు :** ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేద ప్రజలను సీఎం చంద్రబాబు నాయుడు ఆదుకుంటున్నారని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. లివర్ సమస్యతో బాధపడుతున్న వర్షిత్ కు 10 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కును మంగళవారం విజయవాడలోని విపిఆర్ నివాసంలో అందించారు. ఇందుకూరు పేట మండలం నరసాపురం గ్రామానికి చెందిన ఈదూరు మధు కుమారుడు వర్షిత్(9) లివర్ సమస్యతో బాధపడుతున్నారు. లివర్ ట్రాన్స్‌ప్లాంటేషన్ చేయించేందుకు ఆర్థిక స్తోమత లేకపోవడంతో ఈ విషయాన్ని జనసేన నాయకులు గుడి హరి రెడ్డి వేమిరెడ్డి దంపతులకు తెలియజేశారు. వెంటనే స్పందించారు. సీఎంఆర్ఎఫ్‌లో నమోదు చేయించారు. ఈ విషయంలో వేమిరెడ్డి దంపతుల కుమారుడు అర్జున్ రెడ్డి ప్రత్యేక చొరవ చూపారు. ఈ నేపథ్యంలో మంగళవారం 10 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కును ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిసదరు బాధిత కుటుంబానికి అందించారు. వర్షిత్ ఆరోగ్యం మెరుగుపడి, ఉత్సాహంగా తిరిగి రావాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో జనసేన నాయకులు గుడి హరి కుమార్ రెడ్డి, శేఖర్, అశోక్, ఇతర సభ్యులు తదితరులు ఉన్నారు.

## జిల్లాలో నీటిపారుదల సమస్యలను పరిష్కరించండి

### రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుకు ఎంపీ వేమిరెడ్డి విజ్ఞప్తి

**విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు :**నెల్లూరు జిల్లాలోని పలు నీటిపారుదల సమస్యలను పరిష్కరించేలా ప్రత్యేక చొరవ చూపాలని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుని కోరారు. విజయవాడలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మంగళవారం నిమ్మల రామానాయుడుతో భేటీ అయిన ఎంపీ వేమిరెడ్డి.. ఈ సందర్భంగా జిల్లా ఇరిగేషన్‌కు సంబంధించి పలు అంశాలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. ప్రధానంగా కనిగిరి రిజర్వాయర్ అభివృద్ధిపై ఆయనతో మాట్లాడారు. కనిగిరి రిజర్వాయర్ ఆధునికీకరణ ప్రాధాన్యాన్ని మంత్రికి వివరించారు. అలాగే పలు పెండింగ్ ప్రాజెక్టుల పనుల విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. వీటిపై సానుకూలంగా స్పందించిన మంత్రి నిమ్మల.నెల్లూరు జిల్లాలో నెలకొన్న నీటి పారుదల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని స్పష్టం చేశారు.

## మీరు చేసిన అక్రమాలు గుర్తు తెచ్చుకోండి

### మాజీ మంత్రి కాకాణికి, ఎమ్మెల్సీకి నుడా చైర్మన్ కోటంరెడ్డి సవాల్

**విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు :** బాలాజీనగర్ లో మూడు కోట్ల విలువైన కాలువ పోరంబోకు స్థలాన్ని ఆక్రమించి బిల్డింగ్ కడితే అధికారులు సైలెంట్ గా ఉంటారాబాలకృష్ణకు చెందిన అక్రమ కట్టడం కూల్చివేతలో ఎవ్వరి జోక్యం లేదుకక్ష సాధింపులకు మేము దూరంకోర్టు ఆర్డర్ మేరకుకూలిస్తేఅధికారులను బెదిరిస్తారాటీడీపీ నేత జహీర్ఇల్లు కూల్చేసేటప్పుడు కాకాణిగోవర్దన్ రెడ్డి, ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి ఎందుకు మౌనంగా ఉన్నారు? పోలీసులను అడ్డం పెట్టుకుని మీలా మేం విధ్వంసాలు చెయ్యడం లేదు.పాలనను గాడిలో పెడుతున్నాం.బీసీ నేతలపై మాజీమంత్రి కాకాని అక్రమ కేసులు బనాయించలేదా..కోట్ల రూపాయలు విలువ చేసే కాలువ పోరంబోకు స్థలాన్ని ఆక్రమించి బిల్డింగ్ కడితేకోర్టు ఉత్తర్వుల మేరకు కార్పొరేషన్ అధికారులు కూల్చేశారన్నారు. అందులో ఎవరి ప్రమేయం లేదని నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులరెడ్డి వెల్లడించారు. కోర్టు ఆర్డర్ తెలుసుకోకుండా.. మాజీ మంత్రి కాకాణి, ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి గొంతు చించుకుని మాటాడుతున్నారని మండిపడ్డారు. జిల్లా పార్టీ కార్యాలయంలో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ మంత్రి నారాయణ మీద విమర్శలు చేసే స్తాయి కాకాణికి లేదన్నారు. రాక్షస పాలనకు వైసీపీ కేరాఫ్ అని.. విధ్వంసం వారి సిద్దాంతమని కోటంరెడ్డి అన్నారు. కాలువ పోరంబోకు స్థలంలో వైసీపీ నేతలు ఇళ్లు కట్టడితే ప్రభుత్వం ఊరుకుంటుందా.? అని ఆయన ప్రశ్నించారు. కోర్టు ఉత్తర్వుల మేరకు కూల్చేస్తే..అధికారులను బెదిరిస్తారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.. వైసీపీ అధికారంలోకి వస్తుందని కాకాణి పగటికలలు కంటున్నారని ఎద్దేవా చేశారు. మాజీ మంత్రి కాకాణి గోవర్దన్ రెడ్డి చేసిన అరాచకాలు సర్వేపల్లి నియోజకవర్గం మొత్తానికి తెలుసని కోటంరెడ్డి వాఖ్యానించారు. బీసీ నేతల రొయ్యల గుంటల విధ్వంసం చెయ్యడం, అక్రమ కేసులు పెట్టడం ఇంకా ప్రజలు మరిచిపోలేదన్నారు.దళితుడు ఉదయగిరి నారాయణ్ణి పోలీసులు చంపేస్తే.. అతనికి న్యాయం చేయకుండా.. పోలీసుల్ని కాపాడిన నీచ చరిత్ర కాకానిది అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.తాము విధ్వంసం చెయ్యడం మొదలు పెడితే.. ఒక్కరు కూడా రోడ్డుమీద తిరగలేరని.. కానీ తాము అలా చెయ్యడం లేదని

2

## రోడ్డు నిర్మాణంలో తలెత్తిన వివాదం

**విశాలాంధ్ర - ఉలవపాడు :** మండల పరిధిలోని చారిచర్ల పంచాయతీ సుబ్బరాయుడు సత్రం గ్రామంలో నారిశెట్టి మాల్యాద్రి చెందిన సొంత స్థలంలో కొందరు సిసి రోడ్ నిర్మించారు. దంచి పంచాయతీ తీర్మానంతో కూడిన టెండర్ను చూపిస్తూ రోడ్డు వేసేది వేసేది అంటూ ప్రైవేట్ స్థలంలో జెసిపి రావడంతో తమ స్థలంలో రోడ్లు వేయొద్దు అంటూ అది మా ఇంటికి చెందిన ప్రైవేట్ స్థలము దాంట్లో ప్రభుత్వ రోడ్లు వేయడం సరైన పద్ధతి కాదని జనసేన జెండా పట్టుకుని ఆ ఇంటి మహిళ జెసిపికి అడ్డంగా కూర్చుంది. దీంతో జెసిపి ఆపివేయగా పోలీసులు రంగ ప్రవేశం చేసి నాయకులకు వత్తాసు పలుకుతూ తమ సిబ్బందితో ఎలాగైనా రోడ్లు వేయాల్సిందే అంటూ భీష్మించుకూర్చున్నారు. అధికారులతో మాట్లాడటగా ఈ విషయంపై పూర్తిగా ఆలోచించి స్థలం ఎవరిదో సర్వే నిర్వహించి తదుపరి చర్యలు చేపడతామని అక్కడి నుంచి వెళ్లిపోయారు.

## జలగణనకు జిల్లా స్థాయి శిక్షణ-జాయింట్ కలెక్టర్

### జిల్లా స్థాయి శిక్షణలో ఉద్యోగులకు జాయింట్ కలెక్టర్ కె. కార్తీక్ సూచన

**విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:** నీటి వినియోగాన్ని సమర్ధవంతంగా చేయడానికి తద్వారా వ్యవసాయ ఉత్పాదకతను పెంపొందించడానికి జలగణన ఉపయోగపడుతుందని జాయింట్ కలెక్టర్ కె. కార్తీక్ అన్నారు.జిల్లాలో 7వ చిన్నతరహా నీటి వనరులగణన,2 వ జలాశయాల గణనను నిర్వహించేందుకు గణకులకు జిల్లా స్థాయి శిక్షణా కార్యక్రమాన్ని మంగళవారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో నిర్వహించారు.ఈ శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించిన జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ పార్లమెంట్ స్థాండింగ్ కమిటీ నిర్ణయం మేరకు జరుగుచున్న చిన్నతరహా నీటి వనరుల, జలాశయాల గణనను పక్కాగా నిర్వహించాలన్నారు. మొబైల్ అప్లికేషన్ ద్వారా చేసే ఎన్యూమరేషన్ లో మొత్తం ఐదు షెడ్యూల్స్ (గ్రామ, పట్టణ, భూగర్భ జల వనరుల పథకాల,ఉపరితల జలవనురుల పథకాల,వాటర్ బాడీ షెడ్యూల్స్ గురించి సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ శిక్షణలో మొబైల్ యాప్ లోని గణనకు సంబంధించి అన్ని విషయాలపై అవగాహన పెంచుకుని, అనుమానాలను నివృత్తి చేసుకొని మండల స్థాయిలో మిగిలిన వారికి శిక్షణ అందించాలన్నారు. ఈ శిక్షణా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని పూర్తి పారదర్శకంగా, తప్పులకు తావులేని విధంగా ఎన్యూమరేషన్ పూర్తి చేయాలన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో సిపిఓ నరసింహారావు, సహాయ సంచాలకులు అయేషా, ఎస్ ఓ శ్యామ్ కుమార్, వివిధ మండలాల ఎ ఎస్ ఓ లు పాల్గొన్నారు.

## నారాయణ నెల్లూరు నీ జాగీర్ కాదు :మాజీ మంత్రి కాకాణి

**విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు :** వైసిపి కార్యకర్తలతో కిండల్ పడితే కటకటాల పాలవుతారు.అని మాజీ మంత్రి కాకాణి గోర్ధన్ రెడ్డి అన్నారు. మంగళవారం బాలాజీ నగర్‌లో వైసిపి కార్యాకర్త ఇటీని కూల్చి వేసిన దగ్గర మీడియాతో మాట్లాడారు. అధికారం శాశ్వతం కాదుమేము అధికారంలోకి వస్తే కిండల్ పడే అధికారుల అంతు చూస్తాం వైసీపీ కార్యకర్తలపై కక్ష సాధింపు చర్యలు చేపడతారావైసిపి నాయకులకు ఒక న్యాయంటిడిపి నాయకులకు ఒకన్యాయమా. నారాయణ మీ మెడికల్ కళాశాలలో ఎన్ని పంట కాలువలు పోతున్నాయో నీకు తెలియదా?మేము అధికారంలో ఉన్నప్పుడు అనుకొని ఉంటే మీ మెడికల్ కళాశాల బద్దలు బద్దలుగా పగిలి ఉండేది.నారాయణ నిన్ను గెలిపించినందుకు నెల్లూరు ప్రజలు నేడు అసహ్యించుకుంటున్నారు. సామాన్య కార్యకర్తలపై నీ కక్ష సాధింపు చర్యలు ఎందుకువైసిపి కార్యకర్తలను వేధించిన ఏ ఒక్క అధికారులు కూడా వదిలి పెట్టేది లేదునెల్లూరు కార్పొరేషన్ అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. కిండల్ కిండల్‌గా వ్యవహరిస్తే వైసీపీ సమాధానం కూడా ? అదే విధంగా ఉంటుంది అని మంత్రి నారాయణ పై తీవ్రస్థాయిలో వైసీపీ జిల్లా అధ్యక్షుడుమాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి హెచ్చరించారు. ఎంఎల్‌సి చంద్ర శేఖర్ రెడ్డి మాట్లాడూతు మునిసిపల్ అధికారులు అక్రమ కట్టడం అంటూ నిట్టనిలువునా వై సి పి నాయకుడు బాలకృష్ణారెడ్డి ఇంటినికూల్చి వేయడం సరైన చర్య కాదన్నారు. ఇవి కేవలం కక్ష సాధింపు చర్యగా ఉందన్నారు. మంత్రి నారాయణ కు నెల్లూరు ప్రజలు 70 వేలకు పైగా మెజారిటీ ఇచ్చి గెలిపించింది.. సామాన్య ప్రజలను ఇబ్బంది పెట్టడానికా అని ప్రశ్నించారు. మంత్రి నారాయణ నెల్లూరు నగరంలో.. సామాన్యులనే కాదు, వైద్యులను కూడా ఇబ్బంది పెట్టే పరిస్థితి ఏర్పడిందన్నారు.పొగతోటలోని డాక్టర్లకు సంబంధించిన హాస్పిటల్ నేమ్ బోర్డులను తొలగిస్తూ, వారి కట్టడాలను కూల్చి వేస్తూ.. మరికొందరి కట్టడాలను కూల్చివేస్తామంటూ బెదిరింపులకు దిగుతూ డాక్టర్లను మంత్రి నారాయణ భయభ్రాంతులకు గురి చేస్తూ అక్రమపాలన కొనసాగిస్తున్నారని అన్నారు. నెల్లూరులో పేద మధ్యతరగతి వారి ఇళ్లను దౌర్జన్యంగా కూల్చివేస్తూమంత్రి నారాయణ నెల్లూరును సర్వ నాశనం చేస్తున్నారని మండిపడ్డారు. అంతేకాకుండా చిన్నచిన్న ఇళ్లను కూడా..మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ టేపులతో కొలిపించి మరి పన్నులు వేస్తూ ప్రజలను పీడించుకుని తింటున్నాడని దుయ్యబట్టారు. పన్నులు కట్టలేని స్థితిలో ఉన్న పేద వారిపై జులం ప్రదర్శిస్తూ వారి ఇంటి కరెంట్ కనెక్షన్, మంచినీటి కనెక్షన్లు కట్ చేసి నారాయణ పైశాచిక ఆనందం పొందుతున్నారని విమర్శించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలే కాదు ప్రజలు ఎవరిపైనైనా..తెలుగుదేశం పార్టీ చేస్తున్న.. అక్రమాలను ముందుగా తెలియజేస్తే వారికి పార్టీ అండగా ఉంటామని, వారి పక్షాన నిలబడి న్యాయపోరాటం చేస్తామని తెలియజేశారు. జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి నెల్లూరు నగర నియోజకవర్గానికి విచ్చేసి.. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత బాలకృష్ణ రెడ్డి కుటుంబానికి అండగా నిలబడినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలుతెలియజేశారు.

# అవార్డు గ్రహీత అప్పాజికి సన్మానం

విశాలాంధ్ర-ఉదయగిరి : దేశ 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా విధి నిర్వహణలో అంకిత భావంతో పనిచేసిన ఎంపీడీవో ఏ అప్పాజీకి జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. మంగళవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల పంచాయతీ కార్యదర్శులు సిబ్బంది ఎంపీడీవో ఏ అప్పాజీని శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఈవోపీఆర్డి షేక్. కరిముల్లా మాట్లాడుతూ ఎంపీడీవో జిల్లా ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో తీసుకెళ్తున్నారని అలాంటి వ్యక్తికి ఈ అవార్డు రావడం ఎంతో సంతోషదాయకమన్నారు మరెన్నో అవార్డులు అందుకుంటూ ఉన్నత శిఖరాలు అధిరోదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు నాగూర్ బి, రంగనాయకులు జూనియర్ అసిస్టెంట్ ఎండి ఆపరేటర్ ఇమ్రాన్ తదితర కార్యదర్శులు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# దళిత జాతి ఆత్మగౌరవం మందకృష్ణ మాదిగ

విశాలాంధ్ర-కందుకూరురూరల్ : గణతంత్ర దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని ప్రకటించిన పద్మ అవార్డులలో గత 30 ఏళుగా ఎస్సీ వర్గీకరణ లక్ష్యంగా పోరాడుతూ ఎస్సీలకు వెన్నుదన్నుగా నిలబడి ఎన్నో పోరాటాలు చేస్తూ దళితులకు అండగా నిలుస్తూ దళితులకు ఆత్మగౌరవాన్ని కలిగించేందుకు పెద్దన్న పాత్ర పోషించిన మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు వరించడంతో కందుకూరులో పండగ వాతావరణం నెలకొంది ఈ సందర్భంగా కందుకూరు చెందిన ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు జలదంకి నరసింహారావు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు ఆయన పోరాటపటముతో త్వరలోనే ఎస్సీలకు మరింత మంచి జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# బుగ్గేశ్వరకోనలో స్వామికి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - రాపూరు : రాపూరు మండలంలోని అకలి వలస గ్రామ సమీపంలో ఆడేవిలో బుగ్గేశ్వరంలో వెలసి యున్న పరమ శివునికి మాస శివ రాత్రి వెడుకలు, స్వామి వారికి ప్రత్యేకపూజలు ఘనంగా నిర్వహించారు.మంగళ వాయిద్యాలు మంత్రో చారణాలు నడుమ స్వామివారికి అభిషేకం, హెూమాలు, భక్తులకు అన్నదానం కార్యక్రమాలు నిర్వహించారు. ఈవేడుకలను పెంచలకోన దేవస్థానం మాజీ ఛైర్మన్ చెన్ను తిరుపాల్ రెడ్డి దంపతుల ఆధ్వర్యంలో వైభవపేతంగా నిర్వహించారు. హిందూ మతంలో మా స శివరాత్రికి చాలా ప్రాముఖ్యత ఉంది. మాస శివరాత్రి రోజున శివుడిని పూజిస్తే కోరిన కోరికలు నేరవేర తాయని నమ్మకం. ఈ కార్యక్రమంలో ఆకిల వలస సర్పంచ్ చెన్ను పెంచల రెడ్డి పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ విధిగా హెల్మెట్ ధరించాలి

## రవాణా శాఖ అధికారి టివిఎన్ లక్ష్మి సూచన

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : 36వ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలలో భాగంగా మంగళవారం సాయంత్రం ప్రాంతీయ రవాణా శాఖ అధికారి టివిఎన్ లక్ష్మి ఆధ్వర్యంలో ద్విచక్ర వాహనదారులకు హెల్మట్ పెట్టుకోవటం వలన కలుగు ప్రయోజనములగురించి వివరిస్తూ బైక్ ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కందుకూరు ప్రాంతీయ రవాణా శాఖ అధికారి కార్యాలయం నుండి పోస్ట్ ఆఫీస్ సెంటర్ మీదుగా గవర్నమెంట్ హాస్పిటల్ వరకు బైక్ ర్యాలీని నిర్వహించినట్లు తెలియచేశారు. ఈ బైక్ ర్యాలీ యొక్క ముఖ్య ఉద్దేశ్యం కేవలం హెల్మెట్ ధరించక హెడ్ ఇంజురీ అయి ఎక్కువమంది చనిపోతున్నారని అందులో ముఖ్యముగా 18 నుండి 30 ఏళ్ల వయసు ఉన్న యువత చనిపోతున్నారని తెలియచేశారు. మోటార్ బైక్ నడిపేటప్పుడు తప్పని సరిగా ఐఎస్ఐ మార్క్ కలిగిన హెల్మెట్స్ ధరించవలెనని తెలియచేసారు. అదేవిధంగా ప్రతి ఒక్క వాహనదారుడు రవాణా శాఖ పనుల నిమిత్తం కార్యాలయమునకు వచ్చునప్పుడు విధిగా హెల్మెట్ ధరించి రావాలని, హెల్మెట్ ధరించడం మీ సురక్షితం కొరకేనని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా కందుకూరు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ చెన్నూరి రాంబాబు మాట్లాడుతూ ఏదైనా సందర్భంలో ప్రమాదం జరిగినపుడు ప్రతి ఒక్క పౌరుడు తమ యొక్క భాద్యతగా స్పందించి వారికి ప్రథమ చికిత్స అందేవిధంగా చూడవలెనని, బైక్ పై వెళ్ళేటప్పుడు మితిమీరిన వేగంతో వెళ్ళవద్దు అని, రోడ్ పై వాహనం ద్విచక్ర వాహనం నడుపునపుడు విధిగా హెల్మెట్ ధరించవలెనని కార్ నడుపునప్పుడు సీట్ బెల్ట్ ధరించవలెనని తగు జాగ్రత్తతో ఎదుటి వాహనములను గమనిస్తూ ప్రమాదములు బారిన పడకుండా సురక్షితంగా తమ గమ్యస్థానమునకు చేరవలెనని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎన్ఫోర్స్మెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ గోపి నాయక్ మాట్లాడుతూ ట్రిపుల్ రైడింగ్ చేయరాదని సెల్ఫోన్ డ్రైవింగ్ సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనం నడుపు రాదని మద్యం సేవించి వాహనం నడపరాదని తెలియజేశారు ఈ కార్యక్రమంలో రవాణా శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డిఎస్పీకి ఏరియా హాస్పిటల్ డాక్టర్లు అభినందనలు

విశాలాంధ్ర- కావలి : కావలి ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ సూపర్నెంట్ వారి సిబ్బంది మంగళవారం డిఎస్పీ శ్రీధర్ కు ప్రశంసాపత్రం, మొక్కను ఇచ్చి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ విజయవాణి మాట్లాడుతూ కావలి ప్రభుత్వ హాస్పిటల్లో రక్త నిలువలు తక్కువగాఉన్నందున పోలీస్ అమరవీరుల దినోత్సవం నాడు డిఎస్పీ శ్రీధర్ బ్లడ్ వారియర్స్ టీమ్ వారి సహకారంతో తమ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం ద్వారా హాస్పిటల్ కు 75యూనిట్ల రక్తాన్ని ఇవ్వడం జరిగిందన్నారు. ప్రభుత్వ హాస్పిటల్ కు తమవంతు సహకారాన్ని అందించిన డిఎస్పీ కి గణతంత్ర దినోత్సవంలో భాగంగా ఈరోజు ప్రశంసాపత్రాన్ని అలాగే ఒక మొక్కను హాస్పిటల్ సూపర్నెంట్ డాక్టర్ పద్మావతి, ఆర్.ఎమ్.ఓ. డాక్టర్ ప్రమీల, బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ విజయవాణి. డాక్టర్ ప్రణీత్ మరియు బ్లడ్ వారియర్స్ టీమ్ నిర్వాహకులు వినయ్ కుమార్, మొహమ్మద్ అబ్దుల్ అలీంతో కలిసి ఇవ్వడం జరిగిందన్నారు.

# మీరు చేసిన అక్రమాలు గుర్తు తెచ్చుకోండి

(మొదటి పేజీ తరువాయి)

కోటంరెడ్డి వెల్లడించారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు పోలీసులను అడ్డంపెట్టుకుని.. మంత్రి నారాయణతో పాటు.. ఆయన కుటుంబాన్ని వేధించలేదా అని ప్రశ్నించారు.. మంత్రి నారాయణను విమర్శించే స్తాయి చంద్రశేఖర్ రెడ్డికి లేదని కోటంరెడ్డి వ్యాఖ్యానించారు. పై కార్యక్రమంలో నగర మామిడాల మధు, ఉచ్చి భువనేశ్వర ప్రసాద్, అంచురి శ్రీని వాసులు నాయుడు, జహీర్, కోకు మహేంద్ర రెడ్డి, ఆకుల హనుమంత్ రావ్,రామ్,తదితరులు పాల్గొన్నారు.

# నూతన భవనాల పనులను పరిశీలించిన అధికారులు

విశాలాంధ్ర -రాపూరు : రాపూరులో నిర్మాణంలో వున్న తాహసిల్దార్ కార్యాలయం,సబ్ రిజిస్ట్రార్ కార్యా లయం,సబ్ ట్రెజరీ కార్యాలయల నూతన భవన సముదాయాన్ని మంగళవారం నెల్లూరు జిల్లా పం చాయతీరాజ్ ఇంజనీరింగ్ ఎస్ ఈ పి.అశోక్ కుమార్,ఈ ఈ సత్యనా రాయణ రెడ్డి,డి ఈ ఏడుకొండలు ఏఈ వాసు, పరిశీలించారు. వీరితో నూతన భవన సముదాయాల కాం ట్రాక్టర్ చెన్ను భాస్కర్ రెడ్డి తది తరులు పాల్గొన్నారు.

# విజ్ఞానగణి సిపి బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం

విశాలాంధ్ర -కావలి : సామాజికవేత్త మాలకొండ రెడ్డి ఆంధ్రప్రదేశ్ లో ప్రఖ్యాత గ్రంథాలయమైన సిపి బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం ను చరిత్రకారులు సందర్శించి సమాజాన్ని మేల్కొల్పాలని కావలి శాఖ గ్రంథాలయం అభివృద్ధి కమిటీ సభ్యులు మరియు లోక్ అదాలత్ సభ్యులు ఎం మాలకొండ రెడ్డి పేర్కొన్నారు కడప జిల్లా కేంద్రంలో ఉన్న సిపి బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం యోగివేమన విశ్వవిద్యాలయం పరిధిలోనిది దీనిని మాలకొండ రెడ్డి, కడప జిల్లా చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ ఆకిమ్ హజరత్ రెడ్డి మంగళవారం సందర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ బ్రిటిష్ దొర సిపి బ్రౌన్ తెలుగు భాషకు వన్నె తేవాలని వేమన పద్యాలకు విశిష్టమైన ప్రాధాన్యత కల్పించాలని ఎంతగానో కృషి చేశారని తెలిపారు. ఈ గ్రంథాలయంలో చరిత్ర పురాతన గ్రంథాలు భారతం భాగవతం ఇంకా అనేక గ్రంథాలు ఉన్నాయని తెలిపారు. మేధావులు రచయితలు తెలుగు భాషాభిమానులు పోటీ పరీక్షల్లో ఉద్యోగాలు పొందేవారు ప్రఖ్యాత సిపి బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రాన్ని సందర్శించి విజ్ఞానాన్ని పెంపొందించుకొని సమాజానికి అందజేయాలని కోరారు. మాలకొండ రెడ్డి తో పాటు కడప జిల్లా చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ రెడ్డి అక్కు హజరత్ రెడ్డి సందర్శించి గ్రంథాలయ అధికారుల నుంచి విలువైన సమాచారాన్ని తెలుసుకొని ఈ గ్రంథాలయ విశిష్టతని తెలుసుకున్నారని తెలిపారు.

VASTU HOUSING FINANCE

వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్
యూనిట్ 203 & 204, 2 వ అంతస్తు, "ఎ" వింగ్, నవభారత్ ఎస్టేట్, జకారియా బందర్ రోడ్,
సేవ్రి (వెస్ట్), ముంబై 400015. మహారాష్ట్ర. సిఐఎన్ నం. : యు65922ఎంహెచ్2005పిఎల్‌సి272501

సెక్యూరిటైజేషన్ చట్టం 2002 యొక్క సెక్షన్ 13(2) కింద డిమాండ్ నోటీసు

వీహెచ్ఎఫ్‌సిఎల్ నుండి పొందిన పరపతి సౌకర్యాల యొక్క వడ్డీని చెల్లించడంలో మరియు అసలు మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారు. అందుచేత సదరు పరపతి సౌకర్యాలు నిరర్థక ఆస్తులుగా మారాయని వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ ముంబైలోని దాని ప్రధాన కార్యాలయం ద్వారా ఈ క్రింది రుణగ్రహీతలు / హామీదారులు / తనఖాదారులకు నోటీసు జారీ చేయడమైనది. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) కింద వారికి ఈ నోటీసులు జారీ చేయబడ్డాయి, అయితే అవి వారికి అందజేయబడక తిరిగి వచ్చినందున బహిరంగ నోటీసు మార్గంలో వారికి దీని గురించి తెలియజేయడమైనది.

| రుణగ్రహీత, సహ-రుణగ్రహీత పేరు మరియు లోన్ ఎకౌంట్ నం. | సెక్షన్ 13(2) కింద డిమాండ్ నోటీసు తేదీ మరియు బకాయి | తనఖాపెట్టబడిన ఆస్తి యొక్క వివరాలు |
|---|---|---|
| ఖార్తాన మహేష్ (రుణగ్రహీత), ఖార్తాన మమత (సహ-రుణగ్రహీత)<br>LP000000040839 | 12-డిసెంబరు-24 తదుపరి వడ్డీ మరియు దానిపై చార్జీలతో 09-డిసెంబరు-24 నాటికి రూ.1279663/- | సర్వేనం.775/1 బ్లాక్ నెం.1 డోర్ నెం.1/20 శివాలయం దగ్గర, ఆర్ అండ్ బి బంగ్లా ఏరియా, కలిగిరి గ్రామం, పంచాయతీ, మండలం, ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా, కలిగిరి, నెల్లూరు, ఆంధ్రప్రదేశ్, 524224, 18 అంకణాలు లేదా 1144 చ.గజాలు లేదా 120.42 చ.మీ.ల విస్తీర్ణం. ఉత్తరం: కార్తాన సుబ్బయ్య స్థలం, దక్షిణం: కార్తాన వెంకటేశ్వర్లు ఇల్లు (డోర్ నం.5/50), తూర్పు: నీటిపారుదల కాలువ, పడమర: మెయిన్ రోడ్ పాసేజ్. |
| కోర్సిపాటి రవీంద్రారెడ్డి (రుణగ్రహీత), కోర్సిపాటి వనజ (సహ-రుణగ్రహీత)<br>LP000000036956 | 19-డిసెంబరు-24 తదుపరి వడ్డీ మరియు దానిపై చార్జీలతో 09-డిసెంబరు-24 నాటికి రూ.1977375/- | కావలి బిట్ -1, ఎస్.నం.925-3ఎ, డి.నం. 5-1-38బి, వార్డ్ నెం. 5, రజకవీధి, గుర్రంవారి వీధి-2, కావలి మునిసిపాలిటీ, ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా, కావలి, నెల్లూరు, ఆంధ్రప్రదేశ్, 524201, 30 అంకనాలు లేదా 240 చదరపు గజాలు. హద్దులు: ఉత్తరం: చాపల గురవారెడ్డి ఇల్లు, దక్షిణం: గట్టుపల్లి మాలకొండయ్య ఇల్లు, తూర్పు: రోడ్డు, పడమర: కొత్తపల్లి మస్తానయ్య ఇల్లు |

నోటీసు సర్వీసుకు ప్రత్యామ్నాయంగా ఈ చర్యలు తీసుకోబడును. ఈ నోటీసును ప్రచురించిన తేదీ నుండి 60 రోజులలోపు మొత్తం బకాయిలు చెల్లించవలెనని పై రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు మరియు/లేదా వారి హామీదారులు (ఎక్కడైనా వర్తించే చోట)కు సూచించడమైనది. విఫలమైన పక్షంలో ఈ నోటీసు తేదీ నుంచి 60 రోజుల గడువు ముగిసిన తర్వాత సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం తదుపరి చర్యలు తీసుకోబడతాయి. దయచేసి పేర్కొన్న నోటీసు సెక్షన్ 13(13) ప్రకారం రుణగ్రహీతలకు/గ్యారంటీదారులకు/ తనఖా పెట్టిన ఆస్తిని విక్రయించరాదని/లీజుకు ఇవ్వకూడదని/బదిలీ చేయరాదని తెలియజేసిందని తెలియజేయండి.

చట్టంలోని సెక్షన్ 13(13) ప్రకారం పైన పేర్కొన్న తనఖాపెట్టిన ఆస్తిని విక్రయించరాదని/లీజుకు ఇవ్వకూడదని/బదిలీ చేయరాదని రుణగ్రహీతలకు/ హామీదారులకు/ తనఖాదారులకు తెలియజేసినట్లు కూడా దయచేసి పేర్కొన్న నోటీసును భావించవలెను.

తేదీ: 29.01.2025
ప్రదేశము: నెల్లూరు

అధీకృత అధికారి,
వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన లిమిటెడ్

## పశు వైద్య శిబిరానికి విశేష స్పందన : డాక్టర్ పులి వంశీ

**విశాలాంధ్ర నెల్లూరు బ్యూరో :** లింగ సముద్రం మండలంలోని గంగపాలెం గ్రామంలో మంగళవారం ఇంచార్జ్ పశు వైద్యాధికారి పులి వంశీ ఆధ్వ ర్యంలో పశు ఆరోగ్య శిబిరం నిర్వహిం చారు. ఈ సందర్భంగా దూడలకు, గేదెలకు థీ వార్మింగ్, గొర్రెలకు, మేకలకు నట్టలు నిర్మూలన మందులు, బొబ్బ వ్యాధి టీకాలు వేయడం జరిగింది, పశువులకు చూడి పరీక్షలు, యెదకు రాని పశువులకు మాత్రలు, గర్భకోశ వ్యాధులకు చికిత్సలు,చూడిపాలిచ్చే పశువులకు కాల్షియం టానిక్‌లు, లివర్ టానిక్‌లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 31వ తేదీ వరకు పశు వైద్య శిబిరాలుజరుగుతాయని అన్నారు. ఈ సందర్భంగా పశువులకు వచ్చే వ్యాదుల గురించి తగిన చూచనలు సలహాలు, జాగ్రత్తలు గురించి వివరిం చారు. మండలంలోని రైతులుఈ అవకాశాన్నివిని యోగించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జె.వి.ఓ. రమణమ్మ,సిబ్బంది చౌడయ్య, సన్నీ ప్రతాప్, వాణి, ఓ ఎస్ వినోద్ కుమార్ , రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## పంగిలి,నెల్లెపల్లి గ్రామాల్లో పశు అరోగ్య శిబిరాలు

**విశాలాంధ్ర- రాపూరు:** పంగిలి, నెల్లెపల్లి గ్రామాలలో పశు సంవర్ధక శాఖ పశు అరోగ్య శిబిరాలు నిర్వహిం చారు. పాడి పశువులలో నట్టల నివారణ మందులు వాటివలన కలిగే ఉపయెగాల గురించి రైతులకు వివరించారు. పాడి పశువులకు, పెదాలకు, గొర్రెలకు, మెకలకు నట్టల నివారణ, చికిత్సను అందించారు. పశుపోషణలో నట్టల నివారణ ఉప యెగాలను రైతులకు తెలియజేసారు. చూడి పరీక్షలు నిర్వహించారు. గొర్రెలలో షిప్ ప్యాక్స్ టీకాలు వెలసి యున్నారు. పంగిలి క్యాంప్ లో డాక్టర్ ఎం వి అనిల్ కుమార్ ఎడి, జెఇఓ రమణ య్య,ఎహెచ్ ఎ అఖిల్,మహేంద్రా పాల్గొన్నారు. నెల్లెపల్లి క్యాంప్‌లో డాక్టర్ ఎస్. సుప్రజా,విఎ ఎస్ సంక్రాంతి పల్లి,ఎం హెచ్ ఎం ఎస్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 285 పాడి పశువులకు, 140 లెగ దూడలకు,1456 గొర్రె, మెకలకు నట్టల నివారణ మందులు పంపిణీ చెసారు. 1300 గొర్రెలకు షిప్ ప్యాక్స్ టీకాలను వేశారు. ఈ క్యాంప్ ద్వారా 46 మంది రైతులు లబ్ధి పొందారు.

## ఎస్‌టి,ఎస్‌సి, బిసి,మైనారటీ యునైటెడ్ ఫోరం నేతలకు స్వాగతం

**విశాలాంధ్ర-రాపూరు:** గణ తంత్ర దినోత్సవం" ఎంఆర్పీ ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందక్రిష్ణ మాదిగకు పద్మ శ్రీ ప్రకటించినందుకు రాపూరు మండలంలోని గిలక పాడు గ్రామంలో ఆల్ ఇండియా ఎస్ సి,ఎస్టీ,బిసి మైనారిటీ యునైటెడ్ ఫోరం రాష్ట్ర కార్యదర్శి అధ్వరంలో అంగరంగా వైభవంగా తప్పెట్లు తాళ మేళా లలో యునైటెడ్ ఫోరం నాయకులకు గ్రామస్తులు,యునైటెడ్ ఫోరం కార్యదర్శి ప్రసాద్ ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో యునైటెడ్ ఫోరం జిల్లా అధ్యక్షురాలు సయ్యద్ ఆరీఫాకు పూలమాలలు,శాలువాతో ఘనంగా సత్కరిం చారు. అనంతరం నిరుపేద గిరిజిన పిల్లలకు, పెద్దలకు చీరలు దుప్పట్లు నోట్ బుక్స్ ప్యాడ్స్ దగ్గర లోని దేవాలయానికి లైట్లు, రంగోలీ పోటీల్లో గెలచిన మహిళల ఆల్ ఇండియా ఎస్సీ ఎస్టీ బిసి, మైనారిటీ యునైటెడ్ ఫోరం బహు మతులు అందించారు. ఈ కార్యక్రమంలో జాతీయ అధ్యక్షులు డేగ రవి రాఘువేం ద్ర, ఉపాధ్యక్షులు వేగూరు విజయకుమార్, రాపూరు డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ వేసిపోగల హనుమంతయ్య, యునైటెడ్ పోరు జిల్లా అధ్యక్షురాలు సయ్యద్ ఆరిఫా, అరుణామ్మ, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## డెంగ్యూ కేసు ప్రాంతాల్లో నివారణ చర్యలు జిల్లా సహాయ మలేరియా అధికారి

**విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు :** నెల్లూరులోని వేదయపాలెం పట్టణ ఆరోగ్య కేంద్ర పరిధిలోని బివి నగర్‌లోని రోశి రెడ్డి కాలనీ వీధిలో అనుమానిత డెంగు కేసు ప్రబలిన ప్రాంతంలో లార్వా సర్వే, పీడీపీ వర్క్ , ఫీవర్ సర్వే, ఇండోర్ స్పేస్ స్ప్రేయింగ్ కార్యక్రమాలను పరిశీలించారు. ఇంటి పరిసరాలలో అనవసరపు నీటి నిలువలను లేకుండా చూసుకొని దోమల పెరుగుదల జరగకుండా చూడాలని తెలియజేశారు రాత్రిపూట నిద్రించేటప్పుడు దోమతెరలు వాడాలని స్తోమత ఉన్నవారు ఇంటిని మస్కిటో స్క్రీనింగ్ చేయించుకొని కీటక జీనిత వ్యాధులకు గురి కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ యు ఓలు హ్వి, ఆరోగ్య కార్యకర్తలు, ఆశలు పాల్గొన్నారు.

## వయోజనులకు విద్యనందించండి : డిఆర్‌డిఏ పిడి

**విశాలాంధ్ర-ఉదయగిరి :** వయోజనులకు విద్య అందించాలని డి ఆర్ డి ఏ పి డి వి నాగరాజు కుమారి పేర్కొన్నారు మంగళవారం స్థానిక స్త్రీ శక్తి భవనంలో ఉల్లాస్ కార్యక్రమంపై మండల వెలుగు సిబ్బందితో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించి మాట్లాడుతూ వయోజనులకు పుస్తకా లతో పాటు వీడియో రూపేనా విద్యను అందించేలా చూడాలని సూచిం చారు. ఈ శిక్షణ కు నూతనంగా ఎంపికైన సిబ్బందికి శిక్షణ ఉంటుందని వయోజన విద్యకు ఎంపికైన ప్రతి ఒక్కరికి సులభతర పద్ధతిలో బోధన అందించాలన్నారు. అనంతరం సోలార్ విద్యుత్తు పై ఏఈ ఖుద్దూస్ భాష విద్యుత్ వినియోగంపై అవగాహన కల్పించారు. ఈ సోలార్ పద్ధతితో అధికంగా వస్తున్న విద్యుత్ చార్జీలు నుంచి ఉపశమన పొందచ్చని అని అన్నారు అనంతరం చెక్క నగిషీ కేంద్రం ను సందర్శించి ఉత్పాదన మరింత మందికి ఉపాధి కల్పించే ధ్యేయంతో ముందుకు అడుగులు వెయ్యాలని నిర్వాహలకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు కేంద్రంలో తయారు చేసిన కళాత్మకమైన వస్తువులను చూసి సంతృప్తి వ్యక్తం చేసి తయారుచేసిన వస్తువులు క్యాటలాగ్ ఉండేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కార్యాలయ ప్రైమరీ కోఆర్డినేటర్ జి అరుణ్ కుమార్, ఎంపీడీవో అప్పాజీ సంఘమిత్ర సీసీలు వివోఏ లు వయోజన విద్య సభ్యులు పాల్గొన్నారు.

## పొలం పిలుస్తుంది కార్యక్రమం

**విశాలాంధ్ర - గుడ్లూరు :** మండ లంలోని దారకనిపాడు, బసిరెడ్డి పాలెం రైతు సేవా కేంద్రాల పరిదిలోని గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి బి. రవి కుమార్ అధ్యక్షతన పొలం పిలు స్తోంది కార్యక్రమాన్ని నిర్వహిం చారు.. వ్యవసాయ శాఖ, అను బంధ రంగాలు పొలం పిలుస్తోంది వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేం దుకు వ్యవసాయ విస్తరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్య క్రమంలో ప్రత్తి పంటలో ఎరువుల యాజమాన్యం గురించి మాట్లాడుతూ పత్తి పంటను రైతులు తెల్ల బంగారంగా భావిస్తారు. ఎందుకంటే పత్తి పంటలో అధిక దిగుబడులు సాధిస్తే మంచి లాభాలు అర్జించవచ్చు. అధిక దిగుబడులు సాధించాలంటే. పోషక ఎరువుల యాజమాన్యంలో సరైన పద్ధతులు పాటించాలి. అధిక ప్రాధాన్యం సేంద్రియ ఎరువులకే ఇవ్వాలి. ఒక హెక్టారు నేలకు 10 టన్నుల బాగా మాగిన పశువుల ఎరువు అవసరం. 60 కిలోల భాస్వరం, 100 కిలోల నత్రజని, 60 కిలోల పొటాష్ ఎరువులను నాలుగు సమభాగాలుగా చేసుకుని పంట విత్తిన 20,40,60,80 రోజులకు మొక్కల మొదళ్ళ వద్ద వేయాలి. పత్తి పంటలో మెగ్నీషియం లోపం ఉంటే ఆకుల ఈనెలు ఆకుపచ్చగా ఉండి ముదురు ఆకుల అంచుల నుండి మధ్యభాగం పసుపు రంగులోకి మారుతుంది. మెగ్నీషియం లోప నివారణ కోసం ఒక లీటరు నీటిలో 10 గ్రాముల మెగ్నీషియం సల్ఫేట్ కలిపి వారం వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేయాలి. పత్తి పంటలో జింక్ లోపం ఉంటే. కొమ్మ చివరి ఆకులు చిన్నవిగా ఉండి ముడతపడి కణుపుల మధ్య దూరం తగ్గుతుంది. ఒక లీటర్ నీటిలో రెండు గ్రాముల జింక్ సల్ఫేట్ కలిపి 10 రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేయాలి. పత్తి పంటలో బోరాన్ లోపం ఉంటే. ఆకుల కాడలు ఒకే రీతిన ఉండక కొంత తలసరిగాను కొంత పలుచగా ఉండి పూత ఎండిపోవడంతో పాటు కాయలు రాలిపోతాయి. మొక్కల ప్రధాన కాండంపై పగుళ్లు ఏర్పడే అవకాశం ఉంది. కాబట్టి ఒక లీటర్ నీటిలో 1.5 గ్రా బోరాక్స్‌ను కలిపి వారం రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచ్చికారి చేయాలి. ఈకార్యక్రమములో నాయకులు, గ్రామ వ్యవసాయ సహాయకులు అనీల్ వర్మ, రైతులు పాల్గొన్నారు.

## రబీ సీజన్లో వేసిన అన్ని పంటలు నమోదు చేసుకోవాలి : వి.రాము

**విశాలాంధ్ర-కందుకూరు రూరల్ :** మండలంలోని ఓగూరు గ్రామంలో మండల వ్యవసాయాధికారి వి రాము ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. వి రాము మాట్లాడుతూ రైతులు అందరూ మీ గ్రామ రైతు సేవా కేంద్రాలలో సంబధిత గ్రామ వ్యవసాయ సహాయకులు ద్వారా రబీ సీజన్లో వేసిన అన్ని పంటలకు తప్పనిసరిగా పంట నమోదు చేసుకోవాలని కోరారు, తద్వారా రాబోయే రోజుల్లో ప్రభుత్వం ద్వారా పంట నష్ట పరిహారం, ఇన్సూరెన్స్, కొనుగోలు కేంద్రాల ద్వారా అమ్ముకొనుటకు అవకాశం ఉందని తెలియజేసారు. ప్రకృతి వ్యవసాయ మోడల్ మేకర్ పి మాధవ మాట్లాడుతూ ప్రతి రైతు కిచెన్ గార్డెన్ వేసుకోవాలని, ఏటీఎం, ఏగ్రేడ్ మోడల్ గురించి సేంద్రియ డి ఎ పి, సేంద్రియ పొటాష్ గురించి వివరించారు, తదుపరి శనగ పంటను పరిశీలించారు, శనగలో మొదలు కుళ్ళు , వేరు కుళ్ళు తెలుగు ఉన్నదని, దీని నివారణకు తెగుళ్ళు సోకిన పొలాల్లో పంట మార్పిడి (జొన్న, సజ్జ, కొర్ర)చేసుకోవాలని తెలిపారు. ఉధృతి ఎక్కువ కాకుండా ఎకరాకు 200గ్రాములు కార్బన్ డైజిమ్ మరియు 600 గ్రాముల మాన్కోజెబ్ లేదా ట్రైకో డేర్మా విరీడి 5 గ్రాములు ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు అసిస్టంట్ కె అశోక్, ఓగూరు గ్రామ వ్యవసాయ సహాయకులు కె శరత్ కుమార్, పశు వైద్య గ్రామ అసిస్టంట్ షేక్ షాజహాన్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## కండలేరు నిర్వాసితులకు న్యాయం చేయాలని మిడతల నిరసన

**విశాలాంధ్ర-రాపూరు:** మండలంలోని కండలేరు నిర్వాసితులకు అన్యా యం జరుగుతుందని బిజెపి నమామి గంగే రాష్ట్ర కన్వీనర్ మిడతల రమేష్ తెలుగు గంగ కార్యాలయంలో బైఠాయించి నిరసన తెలిపారు. కండలేరు నిరుద్యోగు లతో కలిసి వచ్చి అధికారులు తీరు ను నిరసిస్తూ బిజెపి నేతలతో మిడతల రమేష్ కార్యాలయం వద్ద బైఠాయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కండలేరు నిర్వాసిత అవార్డు దారు లలో 15 00 మంది నిరుద్యోగులు ఉద్యోగ ఉపాధి కొరకు ప్రత్యేక జాబితాలో తమ పేర్లు నమోదు చేయమని తెలిపారు. గత ఐదు సంవ త్సరాలుగా విజ్ఞప్తి చేస్తున్నారని ఆర్ ఆర్ ఆక్ట్ ప్రకారం ప్రతి ఇంటికి ఉద్యోగం లేక ఉపాధి కల్పించాల్సి ఉందన్నారు. ఏదీ లేని పక్షంలో 25 లక్షల నష్టపరిహారం ఒక్కో అవార్డు దానికి ప్రభుత్వం చెల్లించాలని మిడతల డిమాండ్ చేశారు. 1986లో సోమశిల జలాశయం జాతికి అంకితం ఇచ్చినప్పటికీ 35 సంవత్సరాల తర్వాత ప్రత్యేక నిరుద్యోగ సీనియార్టీ జాబితా తయారు చేశారు. అదేవిధంగా కండలేరు నిర్వాసి తులకు జాబితా తయారు చేయ మంటే ప్రభుత్వం నిరాకరిస్తుందన్నారు. ముంపు నిర్వాసితులకు న్యాయం జరగడం కోసం ప్రత్యక్ష ఆందో ళనకు దిగుతామని ప్రభుత్వానికి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కరణం సుభాషిని రఘురామయ్య అల్లూరు నాగేంద్ర సింగ్. నాగలక్ష్మి.పద్మ. విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటా లెప్రసి సర్వే-వైద్యాదికారిణి ప్రమీలా రాజకుమారి

**విశాలాంధ్ర-రాపూరు:** ఈ నెల 20వ తేది నుండి ఫిబ్రవరి 2తేది వరకు (ఎల్ సి డి సి) లెప్రోసి కెస్ డిటెక్షన్ క్యాంపె యిన్ నిర్వహిస్తున్నట్లు వెపి నాపి ప్రాధమిక అరోగ్య కేం ద్రం వైద్యాధికారిణి డాక్టర్ ప్రమీల రాజకుమారి తెలిపారు. ఆశా వర్కర్లు ఎఎన్ఎంలు సూపర్ వైజర్లు,సిబ్బందితో ఇంటింటా సర్వే నిర్వహిస్తున్నా మన్నారు. మంగళవారం మండల కార్యాలయంలో మండల అభివృద్ధి అధికారిణి భవానిని కలిసి మండలంలో ఇంటింటా జరిగే లెప్రోసి సర్వేకు సహకారాలు అందించాలని కోరారు. ఈ సర్వేలో చర్మంపై స్పర్శ లేని మచ్చలు, మందమైన మెరిసే జిడ్డుగల చర్మం,బత్తాయి తొక్క లాగా వుండటం,చెవులపై,వీపు పై,నొప్పిలలేని బొడిపెలు, కనుబొమ్మలు, కనురెప్పలపై వెంట్రుకలు రాలి పోవడం,కనురెప్పలు మూత పడక పోవడం, ముక్కుదిబ్బడ,ముక్కులో నుండి రక్తం కారడం,కాళ్ళు చేతులు తిమ్మిర్లు లేక జోకులు కల్గివుంటుందన్నారు. ఎన్ సి డి నాన్ కమినికపుల్ డిసిజస్ 9రకాలకు సంభందించిన పరీక్షలు నిర్వహించి గుర్తించి బడు తుందన్నారు. ప్రజలం దరూ సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్‌సుదర్శనమ్మ,నిజమున్నిసా,ఇందిరమ్మ,కాంతమ్మ పాల్గొన్నారు.

## మలుపు వద్ద స్పీడ్ బ్రేకర్ ఏర్పాటు

**విశాలాంధ్ర -ఉదయగిరి :** మం డల పరిధిలోని మాసాయిపేట సమీపం ప్రమాదకర మలుపు వద్ద మంగళవారం మన ఫౌండేషన్ అధినేత రాష్ట్ర టీడీపీ కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి సొంత నిధు లతో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేశారు. గతంలో ఈ ప్రమాదకర మలుపు వద్ద రోడ్డుకు ఇరువైపులా ఏపుగా చెట్లు పెరగడంతో ఎదురొచ్చే వాహ నం కనిపించకపోవడంతో అనేక ప్రమాదాలు జరిగినాయి వాహన దారులు కొందరు మృత్యువాత పడగా కొందరు క్షతగాత్రులయ్యారు. స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటుతో ప్రమాదాలు నివారించవచ్చని ప్రజలు తెలిపారు.

## హెల్మెట్లు ధరించండి- ప్రాణాలను కాపాడుకోండి :కావలి డిఎస్పి పి.శ్రీధర్ సూచన

**విశాలాంధ్ర- కావలి:** ప్రజలందరూ హెల్మెట్లు ధరించి ప్రాణాలను కాపాడుకోవాలని కావలి డిఎస్పి పి శ్రీధర్ సూచించారు. మంగళవారం డి.ఎస్.పి శ్రీధర్ ఆధ్వర్యంలో రెండో పట్టణ పోలీస్ స్టేషన్ సిఐ గిరిబాబు, ఎస్సైలు షేక్ గౌస్ బాషా, వెంకటేశ్వర్లు, మహిళా పోలీస్ సిబ్బందితో హెల్మెట్లు ధరించి ద్విచక్ర వాహనంలో రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ నుంచి బృందావనం కాలనీ వరకు ర్యాలీ నిర్వహించారు. ప్రజలందరూ ద్విచక్ర వాహనంలో ప్రయాణించేటప్పుడు హెల్మెట్లు ధరించి ప్రాణాలను కాపాడుకోవాలని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి శ్రీధర్ మాట్లాడుతూ రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా యాక్సిడెంట్లు తగ్గించేందుకు ప్రభుత్వం పెట్టిన పథకంలో భాగంగా జనవరి 16వ తేదీ నుంచి ఫిబ్రవరి 15వ తేదీ వరకు రోజుకో కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా మంగళవారం మహిళ కానిస్టేబుల్లు రెండో పట్టణ పోలీస్ నుంచి పోలీస్ స్టేషన్ నుంచి హెల్మెట్లు పెట్టుకుని ద్విచక్రవాహనంలో బృందావన కాలనీ వరకు ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ చేయడం జరిగిందన్నారు. ప్రజలందరూ ప్రయాణం చేసేటప్పుడు ద్విచక్ర వాహనంలో తప్పకుండా హెల్మెట్లు పెట్టుకుని ప్రయాణం చేయాలని సూచించారు. ఫోర్‌వీలర్‌లో ప్రయాణించేటప్పుడు సీటు బెల్టు తప్పకుండా పెట్టుకొని ప్రయాణించాలని సూచించారు. అంతేకాకుండా మీ ప్రాణాలకు మీరే జాగ్రత్త పడాలని సూచించారు. మా వంతుగా మేము అవగాహన కార్యక్రమం చేసామని, ప్రజలు కూడా గమనించి వాళ్ళ ప్రాణాలకు రక్షణగా హెల్మెట్లు ధరించి ప్రయాణం చేయాలని ప్రజలందరినీ కోరారు.

## హేతుబద్ధీకరణపేరుతో పాఠశాలల మూసివేతను ఆపాలి- బిటిఎ

**విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:** ప్రాథమిక పాఠశాలల బలోపేతం కోసం ఉపాధ్యాయులు 117 జీవోను రద్దు చేయాలని కోరితే, ప్రభుత్వం అందుకు విరుద్ధంగా, ప్రాథమికోన్నత పాఠశాలలను రద్దు చేయడాన్ని బిటిఎ వ్యతిరేకిస్తుందని, యుపి పాఠశాల యధావిధిగా కొనసాగించాలని, 60 కంటే రోలు ఎక్కువగా ఉన్నటువంటి ప్రాథమికోన్నత పాఠశాలలన్నింటిని ఉన్నత పాఠశాలలుగా ఉన్నతీకరణ చేయాలని బిటిఏ నెల్లూరు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మణి సుబ్బు, మాస ప్రసాద్ ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులు కోరుకున్నది ఒకటైతే ప్రభుత్వం ఉపాధ్యాయ పోస్టులను ఎత్తేసే పనికి పూనుకోవడం దుర్మార్గమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. చాలా ప్రాథమికోన్నత పాఠశాలల్లో 60కంటే ఎక్కువగా రోలు ఉన్నప్పటికీని ఏదో ఒక కారణం చూపి వాటిని ఉన్నతీకరించకుండా మోకాళ్లడ్డుకోవడం బడుగు బలహీన వర్గాలకు విద్యను దూరం చేసే కుట్రలో భాగమేనని వారు తెలిపారు. ఉన్నత పాఠశాల నుంచి మూడు నాలుగు ఐదు తరగతిల్ని వెనక్కి పంపిస్తూ ప్రాథమిక పాఠశాలల విలీన కార్యక్రమాన్ని చేయడం వల్ల ఎటువంటి ప్రయోజనం లేదన్నారు. ఎస్సీ ఎస్టీ కాలనీలో ఉన్నటువంటి పాఠశాలలను విలీనం చేయడం వల్ల ఆ సామాజిక వర్గాలకు చెందిన విద్యార్థులు విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉందని వారు వాపోయారు. కాబట్టి ఎస్సీ ఎస్టీ కాలనీలో ఉన్నటువంటి పాఠశాలలను యధావిధిగా కొనసాగించాలని, ప్రాథమికోన్నత పాఠశాలలను కొనసాగిస్తూ 60 కంటే ఎక్కువగా రోలు ఉన్నటువంటి పాఠశాలలను ఉన్నత పాఠశాలలుగా ఉన్నతీ కరించి ప్రభుత్వ పాఠశాలలను కాపాడాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## పశు ఆరోగ్య శిబిరానికి విశేష స్పందన

### గురివిందపూడిలో పశువులకు ఆరోగ్య పరీక్షలు, చికిత్స

**విశాలాంధ్ర-మనుబోలు :** రాష్ట్ర ప్రభుత్వం పశువర్ధన్ పశువర్ధక శాఖ ప్రతిష్టాత్మకంగా ముందస్తు ప్రణాళిక ప్రకారం రాష్ట్రాలోని ప్రతి గ్రామంలో పశు వైద్య శిబిరాలు నిర్వహి స్తున్నామని పశువైద్యాధికారి డాక్టర్ మహమ్మద్ షరీఫ్ తెలిపారు. శిబిరాలను రైతులు ఉపయోగించుకోవాలని పశువులకు ఉచిత వైద్య పరీక్షలు మందులు సరఫరాతో గ్రామ స్థాయిలో నిర్వహిస్తున్నామన్నారు. గ్రామీణ ప్రాంతాలలో నిర్వహిస్తున్న పశు ఆరోగ్య శిబి రాలకు మంగళవారం మనుబోలు మండలం గురివిందపూడి గ్రామంలో రైతుల నుండి మంచి స్పందన లభించింది. మొత్తం 228 పశువులకు సమగ్ర ఆరోగ్య పరీక్షలు, చికిత్స అందించడం జరిగింది. గేదెలు, ఆవులలో చూడి పరీక్షలులి, పునరుత్పత్తి సమస్యలున్న 21 పశువులకు గర్భకోశ వ్యాధుల చికిత్స69 దూడలకు, 75 పెద్ద పశువులకు, గొర్రెలకు నట్టల నివారణ మందులు త్రాగించడం జరిగింది. ఒక గేదెకు యొక్క రెండు కాళ్ళకూ మీడియల్ పటెల్లార్ డెస్మొటమి శస్త్ర చికిత్స చేయడం జరిగింది. పశు ఆరోగ్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకొని, ఆధునిక యాజమాన్య పద్ధతులు అవలంభించుకుని లాభదాయక పశుపోషణ చేపట్టాలని మడమనూరు పశువైద్య అధికారి డా. మహమ్మద్ షరీఫ్ రైతులకు సూచించారు.కార్యక్రమంలో చెన్నూరు సుధీర్ రెడ్డి, సర్వేపల్లి శివ కుమార్ గారు, స్థానిక రైతులు, పశువైద్య సిబ్బంది షేక్ సంశాద్, కల్యాణి, ఇమామ్ భాషా, కామాక్షమ్మ మస్తానయ్య, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## దావోస్ పెట్టుబడులతో స్వర్ణాంధ్ర సాకారం - వేమిరెడ్డి దంపతులు

**విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు :** వరల్డ్ ఎకనామిక్ ఫోరం-2025 సదస్సు ద్వారా రాష్ట్రానికి అధికంగా పెట్టుబడులు తీసుకువచ్చిన విజనరీ లీడర్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తున్నారని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి , కోవూరు ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు మెంబర్ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. దావోస్ పర్యటన సందర్భంగా రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడులపై వారు హర్షం వ్యక్తం చేశారు. దావోస్ పర్యటన సూపర్ సక్సెస్ అయ్యిందని కొనియాడారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందన్నారు. గత పాలకుల వల్ల అదః పాతాలానికి పడిపోయిన పారిశ్రామిక రంగంనేడు కొత్త పుంతలు తొక్కుతూయువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు సిద్ధమవుతోందన్నారు. దావోస్ పర్యటనలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో పాటు యువ నాయకులు మంత్రి నారా లోకేష్ ఎముకలు కొరికే చలిలో తిరుగుతూఎంతో శ్రమించి పలు కంపెనీలు మన రాష్ట్రానికి తీసుకువచ్చారన్నారు.సీఎం చంద్రబాబు సారథ్యంలో ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రానికి 5 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయని, సుమారు 50 కంపెనీలు రాష్ట్రంలో తమ కార్యకలాపాలు ప్రారంభించడం సాధారణ విషయం కాదన్నారు. వీటితో దాదాపు 40,000 మంది యువతకు ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయన్నారు. ఒక్క జూమ్ కాల్ తోనే మిట్టల్ స్టీల్ కంపెనీ తో మాట్లాడి రాష్ట్రానికి 1.46 లక్షల కోట్ల పెట్టుబడులను తీసుకువచ్చిన ఘనత రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ దన్నారు. జనవరి 8న విశాఖపట్నంలో 2 లక్షల కోట్ల ప్రాజెక్టులకు ప్రధాని నరేంద్ర మోదీ శంకుస్థాపన చేయడంలోనారా చంద్రబాబు నాయుడుకృషి పట్టుదల ఎంతో ఉందన్నారు. ప్రముఖ సంస్థలైన టిసిఎస్ బీపీసీఎల్, రిలయన్స్, గ్రీన్ కో, ఆర్సెలార్ మిట్టల్, నిప్పాన్ స్టీల్, పీపుల్ టెక్ వంటి అనేక పరిశ్రమలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టబోతున్నాయని,నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో త్వరలో మన రాష్ట్రం అన్ని రంగాలలో పూర్తిస్థాయిలో అభివృద్ధి సాధించబోతోందని వారు పేర్కొన్నారు. రాష్ట్రంలో ఉన్న అపార వనరులు మౌలిక సదుపాయాలు, అత్యుత్తమ పాలసీలపై పారిశ్రామికవేత్తలను మెప్పించారని చెప్పారు.భేటీ అయిన ప్రతి పారిశ్రామికవేత్త తమ ఎగ్జిక్యూటివ్ నెంబర్లతో చర్చించి రాష్ట్రానికి తప్పకుండా వచ్చి పెట్టుబడులు పెడతామని సానుకూలంగా స్పందించారని వివరించారు.

## విఎస్‌యూలో ముగిసిన ఇంటర్-కాలేజి క్రీడలటోర్నమెంట్

**విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:** విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో నిర్వహించిన ఇంటర్‌కాలేజియేట్ పురుషుల క్రీడల టోర్నమెంట్ విజయవంతంగా ముగిసింది.ఈ కార్యక్రమానికి వైస్ ఛాన్సలర్ ఆచార్యఎస్. విజయభాస్కరరావు ముఖ్య అతిథిగా హాజరై టోర్నమెంట్‌లో గెలుపొందిన జట్లకు బహుమతులు ప్రధానం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "క్రీడలు విద్యార్థుల శారీరక మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. క్రీడల ద్వారా విద్యార్థులు ఏకాగ్రత, సహనం, జట్టుగా పనిచేసే నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవచ్చు. విజయం మాత్రమే కాదు, పోటీల్లో పాల్గొనే ప్రతి క్రీడాకారుడికి క్రీడాస్ఫూర్తి చాలా ముఖ్యమైనది.మన విశ్వవిద్యాలయం ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి, వారికి అవసరమైనమద్దతు అందించేందుకు ఎల్లప్పుడూ ముందుంటుందిఅని పేర్కొన్నారు. అంతేకాక అన్ని కళాశాల క్రీడాకారులు అంతర్ విశ్వవిద్యాలయాల పోటిలలో బహుమతులు సాధించాలన్నారు.ఇది వారి ప్రతిభను ప్రదర్శించేందుకు, విశ్వవిద్యాలయ గౌరవాన్ని మరింత పెంచేందుకు ఒక చక్కని అవకాశమని సూచించారు.

**విజేతలు, రన్నర్ల వివరాలు:**

బాస్కెట్‌బాల్విజేతలు: జెబి డిగ్రీ కాలేజ్, కావలి
రన్నర్లు: వీఎస్యూ కాలేజ్, కావలి
చెస్విజేతలు: జెనెక్స్ విజన్ డిగ్రీ కాలేజ్, నెల్లూరు
రన్నర్లు: వీఎస్యూ కాలేజ్, నెల్లూరు
సాఫ్ట్ బాల్ విజేతలు: డాక్టర్ ఎస్.ఆర్.జె. డిగ్రీ కాలేజ్, ఆత్మకూరు
రన్నర్లు: వీఎస్యూ కాలేజ్, నెల్లూరు
హ్యాండ్ బాల్ విజేతలు: జెబి డిగ్రీ కాలేజ్, కావలిరన్నర్లు: వీఎస్యూ కాలేజ్, నెల్లూరుఉత్తమ శరీరాకృతి (బెస్ట్ ఫిజిక్)విజేతలు: వీఎస్యూ కాలేజ్, నెల్లూరురన్నర్లు: జెనెక్స్ విజన్ డిగ్రీ కాలేజ్, నెల్లూరుఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ కె. సునీత, ప్రిన్సిపాల్ ఆచార్య సిహెచ్. విజయ, స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరీ డాక్టర్ సి.హెచ్. వెంకటరాయులు,టోర్నమెంట్ నిర్వాహకులు డాక్టర్ పి. నారాయణ రాజు, విశ్వవిద్యాలయ పిడి డాక్టర్ ఏ. ప్రవీణ్ కుమార్, ఇతర కోచ్‌లు, ఫిజికల్ డైరెక్టర్లు పాల్గొన్నారు.

## ఇంజనీర్లకు అవగాహన -ఎంపిడిఓ

**విశాలాంధ్ర-రాపూరు:** మండల కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం పంచాయతీ రాజ్ కమీషనర్ ఎఫ్‌డిఓలకు, ఆర్ డబ్ల్యూ ఎస్ అసిస్టెంట్ ఇంజనీర్లకు,సచివాలయ అసిస్టెంట్ ఇంజనేర్లకు డిఈలకు,ఎస్ఓఆర్ డబ్ల్యూఎస్‌లకు ఎస్‌డబ్ల్యూపిసి షెడ్లు పైఇంటిలోని మురికి నీరు భూమిలోకి వినికి పోయెందుకు కమ్యూనిటి సోక్ ఫిట్స్,సోక్ ఫీట్స్‌పై విడియో కాన్ఫరెన్స్ ద్వారా అవగాహన కల్పించారని ఎంపిడిఓ భవాని తెలియజేసారు.

## శ్రీకాకుళంలో జరిగే ఏఐవైఎఫ్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

**విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:** మెగా డీఎస్సీ ఎక్కడ. నిరుద్యోగ భృతి ఎన్నికల హామీని నెరవేర్చాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ మున్నా డిమాండ్ చేశారు. సంతపేట సిపిఐ ఆఫీస్‌లో మంగళవారం ఆయన ప్రెస్ మీట్ నిర్వహించారు. శ్రీకాకుళంలో జరిగే అఖిల భారత యువజన సమైక్య రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలన్నారు.ప్రజా సమస్యలపై నిరంతరం పోరాట చేస్తున్న సంఘం యువజన సంఘం అన్నారు. యువజన సంఘం రాష్ట్ర మహాసభలు శ్రీకాకుళంలో ఫిబ్రవరి 6 వ తేదీ నుండి 9వ తేదీ వరకు మహాసభలు జరగనున్నాయని తెలిపారు. నిరుద్యోగ భృతిపై అమలుపై భవిష్యత్తు ఉద్యమ కార్యచరణ రూపు దాల్చుటకై ఈ మహాసభలు ఉపయోగపడతాయని ఆయన అన్నారు. సమాజంలో జరుగుతున్న అన్యాయాలపై గొంతు ఎత్తి గల మెత్తని నిరుద్యోగ భృతి పై పోరాటాలు యువత కీలకపాత్ర వహించాలని ప్రశ్నించే తత్వం అలవాటు చేసుకోవాలని ఆయన అన్నారు. ఏఐవైఎఫ్ 1959లో మే 3వ తేదీన ఢిల్లీలో మొదటి సదస్సు ఏర్పడిందని, సంఘం ప్రధానమైన ఉద్దేశ్యం హక్కుల సమానత్వం పొందాలన్నారు. జిల్లా అధ్యక్షులు జి విజయకుమార్ మాట్లాడుతూ వర్గాల విభజన అంతం చేయాలనే అంశాల ఆలోచన ప్రసారం చేయాలని, ఏఐవైఎఫ్ కేవలం క్రీడలో, సాంస్కృతికి పరిమితం కాదని, ఏఐవైఎఫ్ అంటే బాధ్యతాయుతమైన సంస్థగా నిరుద్యోగం, నిరక్షరాస్యత, సర్వభౌమ అధికారం, జాతీయ స్వతంత్రం,ప్రజాస్వామ్యం శిక్షణ ఆరోగ్య సౌకర్యాల కొరతలు వాటిపై నిరంతరం పోరాటం చేస్తున్న సంఘం ఏఐవైఎఫ్ అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు వాహనాల మధు బాదుల్లా రహంతుల్లా ఎం కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## యదేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా.!

**విశాలాంధ్రబ్యూరో నెల్లూరు :** కలువాయి మండలం రాజుపాలెం గ్రామ సమీపంలో ఉన్న పెన్నానది తీరానా ఉన్న ఇసుకను రాత్రులు పగలు తేడా లేకుండా కొంతమంది అక్రమార్కులు పెద్ద పెద్ద ప్రోకలైన్లు, భారీ టిప్పర్లతో ఇసుక అక్రమ రవాణా సాగిస్తున్న రెవిన్యూ కానీ పోలీస్ అధికారులు కానీ అటువైపు కన్నెత్తి చూడక పోవడం విడ్డురంగా ఉందని మండల ప్రజలు వాపోతున్నారు. ఒక ప్రక్క కూటమి ప్రభుత్వం అవినీతి రహిత పాలన అందించాలని సిఎం చంద్రబాబు నాయుడు అధికారులకు ఆదేశాలు ఇస్తుంటే కలువాయి మండలంలో మాత్రం ఇందుకు భిన్నంగా జరుగుతుంది. ఇంత జరుగుతున్న ఇసుక అక్రమ రవాణా పై ఉక్కు పాదం మోపక పోవడం పై మామూళ్లు మత్తులో ఊగుతున్నారా అని మండల ప్రజలు విమర్శిస్తున్నారు.